ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రాడార్ కేంద్రం ఏర్పాటుపై రాజకీయమా?

### కెటిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్15(ఆర్ఎన్ఎ): తెలంగాణకు గర్వకారణమైన రాడార్ ప్రాజెక్టుపై భారాస, కేసీఆర్ కుటుంబం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. భారాస అధికారంలో ఉన్నప్పుడే దీనికి సంబంధించిన జీవోలు ఇచ్చారని గుర్తు చేశారు. భారాస అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేవీ రాడార్ స్టేషన్‌కు సహకరించాల్సింది పోయి వ్యతిరేకంగా పోరాటం చేస్తామంటున్నారని విమర్శించారు. దేశ భద్రత, సమగ్రతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తారా..? అని నిలదీశారు. రక్షణ శాఖకు సంబంధించిన షిప్స్‌ను కమ్యూనికేట్ చేసే రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణకు ఎంతో పేరు వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు జిల్లా అటవీ శాఖ నుంచి కేంద్ర పర్యావరణ శాఖ వరకూ అన్ని అనుమతులు పొందిందని చెప్పారు.

సంపుటి: 2 | సంచిక: 188 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 16 అక్టోబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో
# మోగిన ఎన్నికల నగారా




**మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్**
**జారఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13,20న ఎన్నికలు**
**రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు**
**ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక**
**కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి**

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (ప్రభాత ఉదయం): మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడవు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖాడ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగనున్నట్టు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్,

..మిగతా 2లో

## ఈవీఎంలను తప్పు పట్టడం సరికాదు

### ఎగ్జిట్ పోల్స్‌కు అనుకూలంగా ఉంటే కరెక్టా: సిఇసి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (ప్రభాత ఉదయం): ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మరోసారి తోసిపుచ్చారు. ఎగ్జిట్ పోల్స్ కు అనుకూలంగా ఉంటే ఇవిఎంలు కరెక్ట్ అని లేకుంటే రాంగ్ అనే వాదన సరికాదన్నారు. ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా ప్రజలే ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తారని అన్నారు. ఈవీఎంలు 100 శాతం ఫుల్‌ప్రూఫ్‌గా ఉన్నాయని చెప్పారు. ఈవీఎంల పనితీరుపై బీజేపీయేతర పార్టీలు తరచు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలపై సీఈసీ స్పందించారు. ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని అన్నారు. మహారాష్ట్ర, జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలోనూ ఇదే ప్రశ్నలు అడిగితే మళ్లీ మళ్లీ ఇదే సమధానమిస్తామన్నారు. కేరళలోని వయనాడ్, మహారాష్ట్రలోని నాందేడ్, పశ్చిమబెంగాల్‌లోని జసిర్‌హట్ లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాయుతి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది.



## దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు

**రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు**
**దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం**
**రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్**
**రోణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం**
**సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్, అక్టోబర్ 15 (ప్రభాత ఉదయం): పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ

..మిగతా 2లో



## డీఎస్సీకి ఎంపికైన వారికి నిరీక్షణ

### పోస్టింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ వాయిదా

హైదరాబాద్, అక్టోబర్ 15 (ప్రభాత ఉదయం): తెలంగాణ డీఎస్సీ 2024 లో ఎంపికై ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్న నిరుద్యోగ యువతకు కొంత నిరీక్షణ తప్పేలా లేదు. ఉపాధ్యాయ పోస్టింగ్ కేటాయించేందుకు నిర్వహించే కౌన్సెలింగ్ వాయిదా పడింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాల్సిన కౌన్సెలింగ్ కొత్త తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని విద్యాశాఖ తెలిపింది. ఈ మధ్య విడుల చేసిన డీఎస్సీ-2024 ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించిన వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. ఈ పత్రాలు తీసుకున్న 10,006 మందికి మంగళవారం నుంచి పోస్టింగ్ అలాట్ చేయాల్సి ఉంది. అయితే ఈ పక్రియను వాయిదా వేస్తున్నట్టు విద్యాశాఖ వెల్లడించింది. డీఈవో ఆఫీస్‌లకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంది. అభ్యర్థులందరికీ ప్రత్యేకంగా సమాచారం ఇచ్చారు. కొత్త తేదీలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. జిల్లాలకు సంబంధించిన డాటా ఇంకా పూర్తిస్థాయిలో రాకపోవడంతో


..మిగతా 2లో

## ఆత్మనిర్భర్‌లో భాగంగా డేటా సెంటర్లు

### దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది
### టెలికమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ



న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (ప్రభాత ఉదయం): నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే పక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.



## బుద్ధి మార్చుకోని కెనడా ప్రభుత్వం

**భారత్‌పై ఆంక్షలకు**
**వెనకాడమంటూ ప్రేలాపనలు**

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 (ప్రభాత ఉదయం):ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య జరిగిన దగ్గరినుంచి భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతోన్న కెనడా.. తన బుద్ధి మార్చుకోవడం లేదు. ఇప్పుడు ఏకంగా భారత్‌పై ఆంక్షలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు. నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామంటూ రెచ్చగొట్టేలా స్పందించారు. నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మను చేర్చడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ భగ్గుమన్నాయి. దీనిపై తాజాగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో న్యూదిల్లీపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తునకు భారత్ సహకరించడం లేదని

..మిగతా 2లో

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం..

## అస్తవ్యస్తంగా మారిన గ్రామపంచాయతీ వ్యవస్థ

### గుంతలను తలపిస్తున్న అంతర్గత రోడ్లు

### సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజల ఆందోళన

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(ప్రభాత ఉదయం) పల్లెల్లో పారిశుద్ధ్యం పడ కేసింది. ఎక్కడపడితే అక్కడ మురుగునీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్లల్లోని నీరు రోడ్లపై నిలిచిపోయి నీటిగుంతలను తలపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన ప్రత్యేక పరిపాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పల్లెలవైపు కన్నెత్తి చూడడం లేదు వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ధరూర్, కేటిదొడ్డి, గట్టు గద్వాల, మల్దకల్ మండలాలోని అయా గ్రామాలలో పారిశుధ్యం పరాకాష్ట చేరుకోంది. దేశానికి పట్టుకొమ్మలుగా భావించే పల్లెలకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా జ్వరం పట్టుకుంది. మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి రోగాల బారిన పడి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. పచ్చగా, ఆరోగ్యంగా ఉండాల్సిన పల్లెలు పారిశుధ్య లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయి.



ఇండ్ల మధ్య నిలిచిన మురుగునీరు



### పల్లెలో కనిపించని స్పెషల్ ఆఫీసర్ల పాలన

గ్రామ సర్పంచ్ల పదవి కాలం 2024 జనవరి 31 నాటికి ముగియడంతో పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం గా మారింది. వారి పదవీకాలం ముగిసిన గత 9 నెలలు కావస్తుంది. వారి స్థానంలో స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ స్పెషల్ ఆఫీసర్లు సమయపాలన పాటించ కుండా కనీసం గ్రామ పంచాయతీ కార్యాలయాలకు హాజరు కాకపోవడంతో గ్రామాల్లో సమస్యలు పడకేస్తున్నాయంటూ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్లు కార్యాలయానికి వచ్చి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏదైనా సమస్య ను చెప్పుకుందాం అంటే అధికారులు అందుబాటులో ఉండటం లేదని మేము ఎవరితో చెప్పుకోవాలన్నారు. గ్రామపంచాయతీకి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోగా సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం ఏర్పడుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారని సమాధానం చెబుతున్నట్లు వారు తెలిపారు.

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి...


కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు

మొదటి పేజీ తరువాయి...

రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్, హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ

రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా.. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం... దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు.. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు... దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. ' ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నా.. ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరుతున్నా.. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతు న్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు కూడా పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ జన్మదినం సందర్భంగా సన్మానిస్తున్న నాయకులు

# ఘనంగా ఎమ్మెల్యే గాంధీ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్...

కూకట్‌పల్లి,అక్టోబర్ 15 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పి ఏ సి ఛైర్మన్, అరికెపుడి గాంధీ జన్మదినం సందర్భంగా గాంధీ కొండగట్టు అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ తోపాటు డివిజన్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు బోయ కిషన్, జిల్లా వెంకటేష్, భాస్కర్ రెడ్డి, మహేష్, లాలన్, సాయి, కార్తిక్ తో పాటు డివిజన్ నాయకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గజమాలతో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని సన్మానిస్తున్న నాయకులు



గజమాలతో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని సన్మానిస్తున్న నాయకులు

# కొండగట్టులో ఘనంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరకపూడి గాంధీ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి,అక్టోబర్ 15 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర పీఏసీ ఛైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ జన్మదిన సందర్భంగా కొండగట్టు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆరికిపూడి గాంధీ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లక్ష్మీనారాయణ, చర్ల రామ కృష్ణా రెడ్డి, నాగేశ్వర రావు, తడికల రాజి రెడ్డి, ఎల్లం నాయుడు, డాకూరి అక్కి రెడ్డి, సత్య నారాయణ రెడ్డి, అబ్బులు, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్, సాయి, టైల్స్ శ్రీను , ఇతర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బుద్ధి మార్చుకోని కెనడా ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

ఆరోపించారు. అయితే, కెనడా ఆరోపణలు న్యూదిల్లీ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఎలాంటి సాక్ష్యాలు ఇవ్వకుండా ఒట్టావా నిరాధార ఆరోపణలు చేస్తోందని మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా కెనడా ప్రభుత్వం మన రాయబారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, పెద్దఎత్తున బురద జల్లే ప్రయత్నం చేస్తోందని తీవ్ర పదజాలంతో ఆక్షేపించింది. తాజా పరిణామాల నేపథ్యంలో సంజయ్‌కుమార్ వర్మను, మరికొందరు అధికారుల్ని అక్కడినుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలని కూడా నిర్ణయం తీసుకుంది. వారు ఈనెల 19వ తేదీ రాత్రి 11.59 గంటల్లోగా భారత్‌ను వీడి వెళ్లాలని గడువు విధించింది. ప్రతిగా కెనడా సైతం ఆరుగురు భారత దౌత్యాధికారుల్ని బహిష్కరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇది ఇంతటితో ఆగలేదు. ఈసారి గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరును తెరపైకి తెచ్చింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలీస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడా భూభాగంపై పని చేస్తున్నారంటూ తీవ్రంగా ఆరోపించింది. తాజాగా ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ ఆంక్షల ప్రస్తావన తెచ్చారు. మరోవైపు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తో భారత ఏజెంట్లకు సంబంధాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడాలో పని చేస్తున్నారంటూ ఆరోపించింది. 'కెనడాలో ఉన్న భారత ఏజెంట్లు ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి పని చేస్తున్నాయి' అని ఆరోపించింది. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన దర్యాప్తు పురోగతి వివరాలను రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు సోమవారం రాత్రి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఏజెంట్లు తమ భూభాగంపై హత్యలు, హింసాత్మక కార్యకలాపాలకు (బ।సతినీబీబ ఇసతిపతినిజీ జీఇబితిలతిబా) పాల్పడుతున్నారంటూ ఆరోపించారు.

# నవతరానికి ప్రేరణ అబ్దుల్ కలామ్

### కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి

### ఘనంగా అబ్దుల్ కలామ్ జయంతి

కొత్తకోట, అక్టోబర్ 15(ప్రభాత ఉదయం)ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ నేటి తరతరానికి స్ఫూర్తిగా నిలిచిన మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త స్వర్గీయులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కొత్తకోట పట్టణంలోని శాఖ గ్రంధాలయంలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు అణ్వాయుధ పరీక్షలలో భారతదేశాన్ని అను శక్తిగా పటిష్టం చేసి, దేశానికి తొలి మిస్సైల్ ను అందించిన ఘనత అబ్దుల్ కలాం దేనిని జాతీయ హీరోగా నిలబెట్టి ఆయనకు పద్మభూషణ్, పద్మ విభూషణ్, భారతరత్న అవార్డులు వరించాయని చెప్పారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి సైన్స్ మరియు టెక్నాలజీని అభివృద్ధి చేసి తది శ్వాస వరకు భారత మాత సేవలో ధరించి యువత భవిత కోసం భారత యువతను తట్టి లేపి తపించిన మహా తపస్వి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎండి తాజుద్దీన్, సంద వెంకటేష్, ఆశన్న ముదిరాజ్, బాల్ రెడ్డి, రసూల్, వెంకటేష్, నరేష్, మస్తాన్, చంద్రబాబు, హనుమంత్ రెడ్డి, జెకె రాజ్, వెంకటేష్, సర్దార్, రాజు, ఎం కృష్ణరాజు ఘనంగా నివాళులర్పించారు.



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న నాయకులు

# ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత తీర్చాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్

కొత్తకోట, అక్టోబర్ 15(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో మందుల కొరత ఏర్పడిందని ప్రభుత్వ అధికారులు పాలకులు సామాన్య ప్రజలకు మందుల కొరతను తీర్చాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ అన్నారు. ప్రతినిత్యము కొత్తకోట కు పల్లెల నుండి ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ రోగాలతో పేషెంట్లు వైద్యం నిమిత్తము రావడం జరుగుతుందని టిటి, ఇంజక్షన్ బిపి, మొదలగు మందుల కొరత విపరీతంగా ఉండడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన చెప్పారు. ఆసుపత్రిలో డాక్టర్లు సిస్టర్లు ఉంటారు తప్ప నిరుపేదలకు కావలసిన మందులు మాత్రం లేవని అన్నారు, జ్వరం,జలుబు,కాలుకు చేతికి గాయాలైన కనీసం ఐడిన్, కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిటి ఇంజక్షన్ కోసం బయట మెడికల్ షాప్ కు డాక్టర్లు,సిబ్బంది పంపిస్తున్నారని మెడికల్ అధికారులు స్పందించాలి సామాన్య నిరుపేద ప్రజలకు ఉచితంగా అందించే మందులను సకాలంలో ఉంచాలని చెప్పారు. గత ప్రభుత్వము ఆస్పత్రుల్లో డెలివరీ అయినవారికి 5000, రూపాయలు విలువగల బాదంపప్పు, జీడిపప్పు, తేనే,పల్లిపట్టీలు, మొదలాగు వాటిని అందించే వారని ఆడపిల్ల జన్మిస్తే 13,000 మగ పిల్లవాడు జన్మిస్తే 12,000 చొప్పున అందించేవారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం సీజన్ లో వచ్చే వ్యాధులకు మందులను ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.



కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఎల్ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# కిడ్నీ బాధితునికి ఎల్, ఓ,సి అందజేసిన ఎమ్మెల్యే జిఎం ఆర్

కొత్తకోట, అక్టోబర్ 15 (ప్రభాత ఉదయం): కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని14వ వార్డుకు చెందిన జె. ప్రభాకర్ కు నిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ సంబంధిత వైద్యం కోసం, సీఎం సహాయ నిధి ద్వారా 2,50,000, రూపాయల ఎల్, ఓ,సి ని స్వయంగా బాధితుని నివాసానికి వెళ్లి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధి ద్వారా అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, జిల్లాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోయేజ్, కృష్ణారెడ్డి, బీచుపల్లి, సుభాష్, భాస్కర్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీకి ఎంపికైన వారికి నిరీక్షణ

మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుతానికి కౌన్సెలింగ్ వాయిదా వేసినట్టు అధికారులు తెలిపారు. డాటా వచ్చిన వెంటనే కొత్త తేదీలు ప్రకటిస్తామన్నారు. ఒకట్రెండు రోజుల్లోనే ప్రకటన ఉంటుందని అంటున్నారు. జిల్లాలో కౌన్సిలింగ్ నిర్వహించాలి అంటే వివిధ జిల్లాలో ఉన్న వేకెన్సీలు, స్కూళ్ల డాటా లేటెస్ట్ ఉండాలి. దాన్ని ఇంటిగ్రేట్ చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ ప్రక్రియ పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ డాటా లేకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తే గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.



కొత్తకోట పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి, సిఐ, ఎస్సై, కానిస్టేబుల్ సమావేశమై సమీక్షిస్తున్న వనపర్తి జిల్లా ఎస్ పి రావుల గిరిధర్

# విధుల పట్ల పోలీస్ అధికారులు అంకితభావంతో పనిచేయాలి: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

### వార్షిక తనిఖీల్లో భాగంగా కొత్తకోట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కొత్తకోట, అక్టోబర్ 15(ప్రభాత ఉదయం) విధుల పట్ల పోలీసులు అధికారులు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని వనపర్తి జిల్లా ఎస్పీరావుల గిరిధర్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్టేషన్ ను వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సందర్శించి స్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, ఏ ఏ ప్రాంతాలలో నేరాలు, రోడ్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతు న్నాయి, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ... న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కొత్తకోట పట్టణంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపించినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలా దిశగా చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు మరియు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలో పట్టణాలలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు యువకులకు గ్రామాల విపిఓలు, పోలీస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని అడిగి తెలుసుకొని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్, శివ కుమార్, కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటుతున్న ఎస్ పి రావుల గిరిధర్

# ప్రజల మన్ననలు పొందేలా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

**గ్రామాలలో క్రైం ప్రివెన్షన్ పై దృష్టి పెట్టాలి**

**వార్షిక తనిఖీల్లో భాగంగా గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్ పి**



పోలీస్ స్టేషన్ లో వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్ పి శ్రీనివాసరావు



పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది సిబ్బందితో ఎస్ పి శ్రీనివాసరావు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(ప్రభాత ఉదయం) వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను,పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాలను పరిశీలించారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకొని సర్వీస్ కు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధినిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని, అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు అవార్డులు ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని , ఎవరికీ కేటాయించిన విధులు వారు బాధ్యతా నిర్వహించాలని, సిబ్బంది వివరాలు, వారు నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలతో మరియు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని ఫిర్యాదుదారులందరికీ ఒకే రకమైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ జిల్లా పరిధిలోనే ఉండి విధులు నిర్వహించాలని, సమయం దొరికినప్పుడు ఫ్యామిలీతో సంతోషంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు పోలీసు అధికారులు సిబ్బంది సమయం దొరికినప్పుడు వ్యాయామం, యోగ, ధ్యానం, వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ కలిగి ఉండి, మంచి క్రమశిక్షణ సమయపాలన పాటించాలని లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో 5%o% ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైలు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతున్నాయి అడిగి తెలుసుకున్నారు, గత మూడు సంవత్సరాల నుండి నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్ , సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ గురించి ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలన్నారు, సిసిటిఎన్ఎస్ ప్రతి ఫైల్ ను ఏ రోజుకు ఆ రోజు అప్డేట్ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. యఫ్.ఐ.అర్ లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ సిడి, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. అధికారులు సిబ్బంది ప్రొయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. గ్రామాలలో పూర్తి సమాచారాన్ని విపిఓ పోలీస్ అధికారులు తెలుసుకొని ఉండాలని, వారంలో రెండు మూడు సార్లు సంబంధిత గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు, నేరం జరిగాక ఛేదించే కన్న నేరాలు జరగకుండా ముందస్తుగా గుర్తించి నేరాలు జరుగకుండ చూసుకోవాలని అన్నారు. సైబర్ నేరాల గురించి, మాదక ద్రవ్యాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. పాత కొత్త నేరస్థుల పై నిఘా ఉంచాలని, గ్రామాలలో జరిగే నేరాలను ముందస్తుగా పసి గట్టి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి .ఎస్పి సత్యనారాయణ ,గద్వాల్ ఇంచార్జి సీఐ నాగేశ్వర్ రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, పి ఎస్సై లు వెంకటేష్ , స్వాతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.







గుర్రం పై విన్యాసాలు చేస్తున్న సిక్కు యువకులు

## రాజేంద్రనగర్‌కు వచ్చిన సిక్కుల మత గురువు

బుద్వేల్, అక్టోబరు15(ప్రభాత ఉదయం): పంజాబ్‌కు చెందిన సిక్కుల 16వ అధిపతి జర్నల్ జాతేదార్ బాబా జోగా సింగ్ జీ మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ సిక్ చావునీ లోని గురుద్వారా సాహెబ్ బరంబాలా ను సందర్శించారు. అంతేకాకుండా షాహీద్ బాబా అల్బెల్ సింగ్ జీ సహిదీ ఆస్థాన్‌లను సందర్శించారు. గురునానక్ దేవ్ జీ హాకీ గ్రౌండ్‌లోని గుర్రపు స్వారీ షోలను సందర్శించారు. హైదరాబాద్‌లోని సిక్కు చౌనీ మహారాజా రంజిత్ సింగ్ నగర్‌లోని అన్ని సంగత్‌లకు స్వారీ చేసి ఆశీర్వాదాలు అందించారు.



పంజాబ్‌కు చెందిన సిక్కుల మత గురువుకు స్వాగతం పలుకుతున్న సిక్కు సోదరులు



మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నవ యువ యువజన సంఘం సభ్యులు

## మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆజాద్ సేవలు గొప్పవి

బుద్వేల్, అక్టోబరు15(ప్రభాత ఉదయం): మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంను యువత ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి పేర్కొన్నారు. మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో శ్రీరామ్ నగర్ బుద్వేల్ చారస్తా లో మంగళవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్బంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతు గర్వించదగ్గ గొప్ప మేధావి, క్షిపణి పితామహుడు, భావితరాలకు మార్గదర్శి, భారతరత్న ఏపీజే అబ్దుల్‌కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమన్నారు. సంస్థ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ మాట్లాడుతు అబ్దుల్ కలాం జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తినిస్తుందని అబ్దుల్ కలాం, తన జీవితంలో పట్టుదల కృషి ఉంటే విజయాలు సాధించడం కష్టం కాదని నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు చిరంజీవి గౌడ్, కిషోర్, అనిల్, రవి తదితరులు పాల్గొన్నారు.



పీడీపీ నుంచి ఉప్పర్‌పల్లి రోడ్డులో ద్విచక్రవాహనంపై ప్రమాదకరమైన స్టంట్ లు చేస్తున్న యువకుడు



ప్రమాదకరమైన స్టంట్‌లు చేస్తున్న యువకుడు

## రోడ్లపై ప్రమాదకరమైన స్టంట్‌లు

బుద్వేల్, అక్టోబరు15 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తా నుంచి ఉప్పర్ పల్లి వెళ్లే పీవీ నరసింహారావు ఎక్స్ ప్రెస్ వే రోడ్డులో యువత ద్విచక్రవాహనంపై ప్రమాదకరమైన స్టంట్ లు చేస్తూ మంగళవారం హల్ చల్ చేశారు. రీల్స్ కోసం రోడ్డ పై మోటర్ సైకిల్ తో ప్రమాదకరమైన స్టంట్స్ చేయడంతో పక్క నుంచి వాహనాలు నడిపే వారు భయభ్రాంతులకు గురయ్యారు. స్టంట్స్ చేస్తూ యువకుల చాలా సేపు హంగామా చేశారు. బైక్ ముందు వీల్స్ పైకి లేపి రెండు కిలోమీటర్ల మేర ప్రమాదకరమైన స్టంట్స్ చేసిన పోకిరిలు. రీల్స్ కోసం తెల్లవారుజామున రోడ్డు పైకి చేరుకున్న యువకులు. వీటిని అరికట్టాలంటున్న ప్రజలు.



హిందీ చేతన మాస్ కార్యక్రమం ముగింపు సమావేశంలో పాల్గొన్న ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ టీ తారా సత్యవతి

## ఐఐఎంఆర్‌లో ముగిసిన హిందీ చేతన మాస్ కార్యక్రమం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ టి తారా సత్యవతి

బుద్వేల్, అక్టోబరు15(ప్రభాత ఉదయం): సెప్టెంబర్ 14వ తేదీ నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు రాజేంద్రనగర్ లోని జాతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ (ఐఐఎంఆర్) లో నిర్వహించిన హిందీ చేతన మాస్ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఐఐఎంఆర్ హిందీ సెల్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ జీను జాకబ్ ఆధ్వర్యంలో ఈ నెల రోజులపాటు వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ఆ పోటీలలో గెలుపొందిన వారికి సంస్థ డైరెక్టర్ డాక్టర్ టి. తారా సత్యవతి నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందీ భాషకు దేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రాధాన్యత ఉందన్నారు. హిందీ రాజ్య భాషా అని గుర్తు చేశారు. ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఐకమత్యంగా ఉంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు రీతూ దలాల్, జి సరస్వతి, డాక్టర్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## గాంధీజీ ఆశయాలతో యువత సన్మార్గంలో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**బాపు బాటలో సత్యశోధన పాదయాత్రలో సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే**

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(ప్రభాత ఉదయం)గాంధీ గ్లోబల్ ఫ్యామిలి, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో పిల్లల భవిత కోసం చేపట్టిన పాదయాత్ర మంగళవారం గద్వాలకు చేరుకుంది. ఈ సందర్భంగా గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన సత్యశోదన పాదయాత్రకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో భాగస్వాములు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కొంతమంది నేడు నాయకులు గాంధీజీని చంపిన వారికి కూడా ప్రోత్సహిస్తున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ప్రస్తుత సమాజంలో యువత తప్పుడు మార్గాన ప్రయణిస్తున్నారని, యువతలో మార్పు తీసుకరావడం కోసం ఇలాంటి పాదయాత్రలు చాల అవసరమన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జాన్ ప్రతిష్టాన్ ఛైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ... బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర అక్టోబరు 2న అలంపూర్‌లోని జోగుళాంబ ఆలయం నుంచి ప్రారంభమై వంద రోజుల పాటు సాగనుందన్నారు. ఈ యాత్ర 2025, జనవరి 12న అచ్చంపేట, నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఉమామహేశ్వర దేవాలయం వద్ద ముగుస్తుందన్నారు. ఈ పాదయాత్రలో చేనేత వస్త్రధారణను ప్రోత్సహించడం, మద్యం, మత్తు మందుల వాడకాలను నివారించడం, స్వదేశీ వైద్యాన్ని ఆదిరించడం, సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం, యోగా, పౌష్టికాహారం, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్స హించడం, నైతిక, ఆధ్యాత్మిక విలువలతో కూడిన విద్య కోసం కృషి చేయడం, ప్రకృతి పర్యావరణం, జీవ వైవిధ్యాన్ని కాపాడటం, పని సంస్కృతిని పెంపొందిండం, అలాగే సత్యం, అహింస పునాదులుగా సమసమాజాన్ని స్థాపించడానికి అడుగులు వేయడమని పేర్కొన్నారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో కూడా చేనేత రంగంలో కూడా ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులను వాడాలని, విదేశీ వస్తువులకు స్వస్తి చెప్పాలని ప్రజలలో అవగాహన కల్పించే విధంగా ఈ యాత్ర ఉద్దేశమన్నారు. గాంధీజీ వేషాదారణతో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కురవ హనుమంతు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జి వేణుగోపాల్, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ వేషధరణలో చిన్నారులు





ఉద్యోగంలో చేరుతున్నాను నూతన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

## ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15(ప్రభాత ఉదయం)గద్వాల జిల్లాలో కొత్తగా ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకమైన స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయుల కేటాయింపు ప్రక్రియను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇస్తు అవసరమైన పాఠశాలలకు కేటాయించడం జరుగుతుందన్నారు. మెరిట్ ఆధారంగా ఆన్ లైన్ పద్ధతిలో పూర్తి పారదర్శకతతో కేటాయింపులు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఇప్పటికే నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయ అభ్యర్థులు కేటాయించిన పాఠశాలలో బుధవారం విధులకు ఖచ్చితంగా హాజరు కావాలన్నారు. కేటాయింపులు అనంతరం ఎలాంటి సిఫారసులకు తావు లేదని, ఉపాధ్యాయులందరూ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, రాబోయే పరీక్షలలొ మంచి ఫలితాలు సాధించి జిల్లాను మొదటి వరుసలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపికైన ఉపాధ్యాయులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగారావు, జెడ్పి సిఈఓ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముడా ఛైర్మన్‌గా లక్ష్మణ్ యాదవ్



మహబూబ్ నగర్, అక్టోబర్ 15(ప్రభాత ఉదయం) మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి క్లాస్మేట్ లక్ష్మణ్ యాదవ్ ముడా ఛైర్మన్ గా నియమితులయ్యారు. మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(ముడా) ఛైర్మన్ గా నియమితులైన లక్ష్మణ్ యాదవ్ ను మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ సందర్భంగా లక్ష్మణ్ యాదవ్ కి జిఎంఆర్ దంపతులు అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

## కలకొండ కాంతయ్య డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న కలకొండ కాంతయ్య

బుద్వేల్, అక్టోబరు15(ప్రభాత ఉదయం): ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కలకొండ కాంతయ్య డిమాండ్ చేశారు . రాజేంద్రనగర్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం (ఏ ఆర్ దేవరాజ్ భవన్) లో మంగళవారం రంగారెడ్డి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు జె. అంజయ్య అధ్యక్షతన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర కాలంలో ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన వ్యవసాయ కార్మికులైన అనగారిన పేదలకు భూ పంపిణీ మాత్రం జరగడంలేదన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేదలకు భూములు ఇస్తాం... ఇండ్లు ఇస్తాం... ఇళ్ల స్థలాలు ఇస్తామని, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వస్తున్నారు తప్ప తీర పేదల సమస్యలు మాత్రం పరిష్కరించబడుతలేవని ఆయన వాపోయారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేదలే వ్యవసాయ కార్మికులుగా, కూలీలుగా జీవిస్తున్న పరిస్థితి ఉందని, వారికి నేటికీ కూడు, గూడు, గుడ్డ వ్యవసాయం చేసుకుని బ్రతకడానికి భూమి లేకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరి తప్ప ఇంకోటి కాదు అని ఆయన ఘాటుగా విమర్శించారు . ప్రభుత్వాలు తలుచుకుంటే పేదలకు భూమి ఇవ్వడం పెద్ద పనేమీ కాదన్నారు. బడా బాబుల చేతిలో వందలాది ఎకరాలు ఉన్నాయని ఆ భూములు ఎవడబ్బ సొమ్మని వాళ్ల పేరు పెట్టుకున్నారని ఆయన అడిగారు. అసైన్మెంట్ చట్టాలు వచ్చినా చట్టం సక్రమంగా అమలు కాకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరికి తార్కారమన్నారు. పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే మొదట భూ పంపిణీ జరగాలని, దానికోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భూ పోరాటలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో కూడా అనేక పోరాటాలు చేసి ఎర్రజెండా నాయకత్వాన పేదలకు భూములు పంపిణీ చేసిన చరిత్ర ఉన్నదన్నారు. ఎర్రజెండా ఎప్పుడు పేదలకు అండగా ఉంటుందని తెలిపారు. దానికోసం కార్యకర్తలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గ్రామాలలో సమస్యలు తెలుసుకుని సమస్యలపై నిత్య పోరాటాలకు సిద్ధంగా వలసిన అవసరం ఉందని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా ఆరు గ్యారంటీల అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. నవంబర్ 29, 30 తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశాలు శంషాబాద్ లో నిర్వహించి మొదటి రోజు రాష్ట్రస్థాయి సెమినార్ కూడా నిర్వహించ తలపెట్టామని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు, రంగారెడ్డి జిల్లా సీపీఐ మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు, రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రబులిగం, రాజేంద్రనగర్ మండల సీపీఐ కార్యదర్శి ఎండి రియాజ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి నరసింహారెడ్డి, బి కే యం యు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు శివాల లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గాలయ్య, జిల్లా సమితి సభ్యులు రాములు, స్వరూప తదితరులు పాల్గొన్నారు



విద్యుత్ నూతన డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న డి ఇ గా పదోన్నతి పొందిన చేవెళ్ల ఏడిఈ స్వామి



నూతన డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న మోకిలా సబ్ డివిజన్ ఏ ఈ లు ప్రదీప్ కుమార్, ప్రవీణ్, హోము నాయక్ లు

# ఇబ్రహీంబాద్ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్‌గా రమేష్ చంద్ర



పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న ఇబ్రహీం బాగ్ డి ఈ రమేష్ చంద్ర

## డిఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు వెల్లువ



డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న చేవెళ్ల, షాబాద్ ఏ ఈ లు జానీ మోహినిద్దీన్, నరేందర్ లు



డి ఈ రమేష్ చంద్రకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంట్రాక్టర్ రాజశేఖర్ రెడ్డి

నార్సింగి, అక్టోబర్ 15 (ప్రభాత ఉదయం): ఇబ్రహీం బాగ్ విద్యుత్ డివిజనల్ ఇంజనీరుగాఎం రమేష్ చంద్ర పదవి బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం నార్సింగి లోని విద్యుత్తు డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. రమేష్ చంద్ర డీఈ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా డి ఈ స్వామి,అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ లు మేడి రమేష్,అంబేద్కర్, రాజేష్, అసిస్టెంట్ ఇంజనీర్లు నరేందర్, జానీ మొహినుద్దీన్, ప్రదీప్ కుమార్, ప్రవీణ్, దుర్గాప్రసాద్, సంతోష్, విద్యుత్ ఉద్యోగుల సంఘం నేత ఎం భాస్కర్ రెడ్డి, లు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ డీఈ గా పనిచేసిన ఎం శివ శంకర్ రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన విద్యుత్ డి ఈ రవిచంద్ర మాట్లాడుతూ... విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించటానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా టీజీఎస్పీడీసీఎల్ సంస్థ సీఎండి ముషారఫ్ ఆదేశాలను తూచా తప్పకుండా పనిచేస్తూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు.



నూతన డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న చేవెళ్ల ఏ డి ఈ రాజేష్ బాబు




డి ఈ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఏ ఏ ఓ రాజు



డి ఈ రమేష్ చంద్ర కు శుభాకాంక్షలు తెలుపుతున్న చిలుకూరు సెక్షన్ ఏఈ



నూతన డి ఈ రమేష్ చంద్రకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏ డి ఈ అంబేద్కర్



నూతన డి ఇ రమేష్ చంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఏఈ లు హాథిరాం,హోమూ నాయక్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.